# Bhakti Vriksha

ISKCON




## APPLY BHAGAVAD GITA INTO YOUR LIFE

**Hare Krishna**
**maha mantra**

# Kirtana



(జయ) రాధా-మాధవ (జయ) కుంజవిహారీ
(జయ) గోపి-జన-వల్లభ (జయ) గిరివరధారీ
(జయ) యశోదానందన, (జయ) వ్రజజనరంజన,
(జయ) యమునా-తీర వన-చారీ



## శ్రీ గురు ప్రణామ

ఓం అజ్ఞానతిమిరాంధస్య జ్ఞానాంజనశలాకయా
చక్షుర్ ఉన్మీలితం యేన తస్మై శ్రీ గురవే నమః

***I was born in the darkest ignorance, and my spiritual master opened my eyes with the torch of knowledge. I offer my respectful obeisances unto him.***


# శ్రీల ప్రభుపాద ప్రణతి

నమ ఓం విష్ణు-పాదాయ కృష్ణ-ప్రేష్ఠాయ భూతలే ! శ్రీమతే
భక్తివేదాంత-స్వామిన్ ఇతి నామినే !!

నమస్తే సారస్వతే దేవే గౌర-వాణీ-ప్రచారిణే ! నిర్విశేష-
శూన్యవాది-పాశ్చాత్య-దేశ-తారిణే!!

***I offer my respectful obeisances unto His Divine Grace A.C. Bhaktivedanta Swami Prabhupada, who is very dear to Lord Krishna on this earth, having taken shelter at His lotus feet.***

***Our respectful obeisances are unto you, O spiritual master, servant of Sarasvati Gosvami. You are kindly preaching the message of Lord Chaitanya deva and delivering the Western countries, which are filled with impersonalism and voidism.***




# శ్రీ పంచ-తత్వ మహామంత్ర

(జయ) శ్రీ కృష్ణ చైతన్య
ప్రభు నిత్యానంద
శ్రీ అద్వైత గదాధర
శ్రీ వాసాది గౌర భక్తవృంద



హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే
హరే రామ హరే రామ రామ రామ హరే హరే



# Ice breaker

What did you think the first time you saw a devotee with Tilak on his forehead?



## నామామృతము

<u>ఈ యుగమునకు - కీర్తనము</u>

*కృతే ధ్యాయతో విష్ణుం త్రేతాయం జయతో మఖై,*

*ద్వాపరే పరిచర్యాయాం కలౌ తత్ హరికీర్తనాత్ ॥* (భా. 12:3-52)

కలియుగమైన ఈ యుగమునందు కీర్తనము కాకుండగా ఆత్మ సాక్షాత్కారమునకు మరియు జీవితపు పరిపూర్ణతలకును సంబంధించిన ఏ ఇతర విధానములను ఎవ్వరును నెరవేర్చలేరు. ఈ యుగములో కీర్తనము ముఖ్యమైనది.

ప్రతి ఒక్కరు మరే ఇతర వాటి మీదకాక పరమ సత్యమైన విష్ణువు మీదనే ధ్యానము పెట్టవలెనని అన్ని వైదిక సారస్వతములు నిర్ధారించుచున్నవి. కాని విభిన్న యుగములకు విభిన్నమైన విధానములు చెప్పబడినవి. మానవులు ఎన్నో వేల సంవత్సరములు జీవించిన సత్యయుగములో నిగూఢమైన ధ్యాన యోగ విధానము సాధ్యపడేది. కానీ, ఇప్పటి జనులు దీనిని నమ్మజాలరు. కాని పూర్వయుగములో ఒక నూరు వేల సంవత్సరములు జీవించే మానవులు ఉండే వారు. ఆ యుగము సత్యయుగము మరియు ఆ కాలములో నిగూఢ ధ్యాన యోగము సాధ్యమయ్యేది. ఆ కాలములో

## నామామృతము

CONTD>>

గొప్ప యోగియైన వాల్మీకి ముని 60 వేల సంవత్సరములు ధ్యానము ఆచరించారు. అందువలన ఇది చాలా ఎక్కువ కాలమునకు సంబంధించిన విధానము. ఈ యుగమున ఇది ఆచరించుటకు సాధ్యము కానిది. కాని ఎవరైన ఒక ప్రహసనము చేయదలిస్తే, అది వేరు సంగతి. అలాకాక ఎవరైన నిజముగా అటువంటి ధ్యానమును అభ్యసించదలచి అటువంటి పరిపూర్ణత పొందాలంటే దానికి చాలా అత్యధిక సమయము పడుతుంది.

దాని తర్వాతిదైన త్రేతాయుగములో ఆత్మసాక్షాత్కారమునకు, అనేక రకములైన యజ్ఞ క్రతువులు నిర్వహించుటయే విధానముగా వేదములలో చెప్పపడినది.

తర్వాతి యుగమైన ద్వాపరయుగమునందు మందిర ఆరాధన, విధానముగా చెప్పబడినది.

ఇప్పటి యుగములో హరి కీర్తనము అనగా దేవాదిదేవుడైన హరి అనగా కృష్ణుని కీర్తించుట ద్వారా అదేరకమైన ఫలితమును పొందవచ్చును.

## హరేకృష్ణ మహామంత్రము

'హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే / హరేరామ హరేరామ రామ రామ హరే హరే' అనే మంత్రం జపించడం వల్ల కలిగే ఆధ్యాత్మిక క్రంపనలు మన ఆధ్యాత్మిక చైతన్యాన్ని పునరుత్తేజపరచడానికి తోడ్పడతాయి.

జీవాత్మలుగా మనం అందరం మొదట కృష్ణచైతన్యం కూడి ఉన్న వాళ్లమే అయినా, అనాదిగా మనకు ఏర్పడిన భౌతిక ప్రకృతి సంపర్కం వల్ల మనలోని ఆ కృష్ణ చైతన్యం మరుగునపడి కలుషితమైనది.

మనమిప్పుడు నివసిస్తున్న భౌతిక వాతావరణాన్ని 'మాయ' అంటారు. 'మాయ' అంటే 'లేనిది' అని అర్థం. ఈ మాయ అంటే ఏమిటి? నిజానికి మనం కఠినమైన ప్రకృతి శాసనాల పిడికిలిలో జీవిసున్నా, మనం అందరం భౌతిక ప్రకృతికి ప్రభువులం కావడానికి ప్రయత్నిస్తున్నాము. ఇదే మాయ. ఒక సేవకుడు కృత్రిమంగా సర్వ శక్తివంతుడైన తన యజమానిని అనుకరింపజూస్తే అతడు మాయలో, భ్రాంతిలో ఉన్నాడని అంటాము.

## ఈ దేహము కాదు CONTD>>

భౌతిక ప్రకృతి వనరులను వినియోగించుకొనడానికి మనం సాహసిస్తున్నాము. కాని అలా ప్రయత్నించిన కొద్దీ ప్రకృతి పన్నిన క్లిష్టమైన వలలో ఇంకా ఇంకా మనం చిక్కుకొని పోతున్నాము. ప్రకృతిని జయించడం కోసం మనం తీవ్రమయిన పోరాటం కొనసాగిస్తున్నప్పటికీ వెనుకటి కంటే ఎక్కువగా నేడు దాని మీద ఆధారపడుతున్నాము. భౌతిక ప్రకృతిపై మనం జరుపుచున్న ఈ మాయా సమరాన్ని శాశ్వతమైన కృష్ణచైతన్య సాధన ద్వారా వెంటనే మనము నిలిపి వేయవచ్చు.

"హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే / హరేరామ హరేరామ రామ రామ హరే హరే" అనేది స్వతఃసిద్ధమైన శుద్ధ చైతన్యాన్ని మనలో తిరిగి మేలుకొల్పే ఆధ్యాత్మిక ప్రక్రియ. ఆధ్యాత్మిక ప్రకంపనాలతో కూడిన ఈ మంత్రాన్ని జపించడం వల్ల మన హృదయాలలోని సంశయాలన్నింటినీ పారద్రోలవచ్చు. అలాంటి సంశయాల కన్నింటికీ మూలసూత్రం "నేను గాంచు సర్వానికి నేనే ప్రభువును అనే మిథ్యా భావన".

కృష్ణచైతన్యం మన మనస్సుపై కృత్రిమంగా ఆరోపించేది కాదు. ఈ చైతన్యం ప్రతి జీవికి సహజమైనది. ఆధ్యాత్మికమైన ఈ మంత్ర ప్రకంపనలను విన్నప్పుడు మనలో కృష్ణచైతన్యం పునరుద్బోధిత మవుతుంది.

**ఈ దేహము కాదు** CONTD>>

ఈ యుగానికి సరళమైన ఈ ధ్యాన విధానం నిర్దేశించబడినది. ఈ మహామంత్ర జపము వల్ల అలౌకికమైన పారవశ్యానుభూతి ఎలా కలుగుతుందో అభ్యాసం వల్ల స్వయంగా తెలుసుకోవచ్చు.

అందుచేత పరిశుద్ధ భక్తుని పెదవుల నుంచే ఈ మంత్రోచ్చారణము వినాలి. దానివల్ల వెంటనే ఫలితము కనిపిస్తుంది. అయితే అభక్తుని పెదవుల నుండి వెలువడే ఈ మంత్ర ధ్వనిని వినకుండా సాధ్యమైనంత వరకు పరిహరించడం మంచిది. పాము పెదవులు సోకితే పాలు కూడా విషయమవుతాయి కదా!

'హర' అనే పదం భగవంతుని శక్తిని సంబోధించే రూపం. 'కృష్ణ', 'రామ' అనే పదరూపాలు భగవంతుడినే సంబోధించేవి. 'కృష్ణ', 'రామ' అనే రెండు పదాలకు అర్థం పరమానందం అని. 'హరా' అనేది దేవాదిదేవుని పరమానంద శక్తి. ఇది సంబోధనలో 'హరే' అవుతుంది. భగవంతుని పరమానందశక్తి మనము భగవంతుని చేరడానికి తోడ్పడుతుంది.

'మాయా' అనే భౌతిక శక్తి కూడా భగవంతుని వివిధ శక్తులలో ఒకటి. జీవాత్మ కూడా భగవంతుని శక్తే. అది ఆయన తటస్థ శక్తి.

## ఈ దేహము కాదు CONTD>>

జీవాత్మ భౌతిక శక్తి కన్నా శ్రేష్ఠమైన శక్తి అని వర్ణించబడింది. శ్రేష్ఠమైన శక్తి తక్కువ శక్తితో కలిసినపుడు వాటికి తగిన సమన్వయం వుండదు. కాని శ్రేష్ఠమైన తటస్థ శక్తి శ్రేష్ఠతరమైన హరా అనే శక్తితో కలిసినప్పుడు అవి చక్కని సమన్వయం పొంది ఆ కలయిక ఆనందదాయకం అవుతుంది.

'హరే', 'కృష్ణ', 'రామ' అనే మూడు పదాలు ఈ మహా మంత్రానికి ఆధ్యాత్మిక బీజాలు. బద్ధ జీవికి రక్షణ కల్పించమని భగవంతుణ్ణి, ఆతని శక్తిని ఆధ్యాత్మికంగా ఆహ్వానించడమే ఈ మంత్ర జపానికి అర్థం. తల్లి సాన్నిధ్యం కోసం గొంతెత్తి ఏడ్చే పసిపాప ఏడుపు వంటిదే ఈ మంత్రం. భక్తుడు తన తండ్రియైన భగవంతుని అనుగ్రహం పొందటానికి తన తల్లియైన హరా తోడ్పడుతుంది. ఈ మహామంత్రాన్ని శ్రద్ధగా జపించే భక్తునికి భగవంతుడు దర్శనమిస్తాడు.

కలహాలతో కపటాలతో నిండియున్న ఈ కలియుగములో ఈ మహామంత్ర జపము కంటే శక్తివంతమైన ఆత్మసాక్షాత్కార సాధనం మరొకటి లేదు.

"హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే / హరేరామ హరేరామ రామ రామ హరే హరే"

***ఆత్మ సాక్షాత్కార శాస్త్రం***

# DISCOVERY



**కనుగొనండి :**

1. హరేకృష్ణ మంత్రము మన చైతన్యాన్ని ఏమి చేస్తుంది?
2. ప్రస్తుతము మన చైతన్యము ఎందుకు కలుషితమైనది? దీనివలన మనము ఏమని తప్పుగా ఆలోచిస్తున్నాము?

# UNDERSTANDING



**అవగాహన :**

1. మనము భౌతిక శక్తిని అనుభవించటానికి ప్రయత్నిస్తే ఏమి జరుగుతుంది?
2. భౌతిక శక్తిపై మనము జరుపుతున్న సమరాన్ని ఏ విధంగా ఆపవచ్చు.
3. మహామంత్రం యొక్క అర్ధము వివరించండి.
4. జీవులకు ఆంనదాన్నిచ్చే విషయం ఏమిటి? మహామంత్రం మనకు ఎందుకు ఆనందాన్ని ఇస్తుంది?
5. మహామంత్రమును జపము చేయడం మనకు ఎందుకు ముఖ్యము?

# APPLICATION



**అనువర్తనము :**

1. కీర్తన మరియు జపము చేయు సమయమున మీ అనుభవాలను వివరించండి.



**ప్రచారమే సర్వసారము** *మానవ సమాజ శ్రేయస్సు కొరకు భగవంతుడు హరే కృష్ణ ఉద్యమమును ప్రారంభించారు*

ధర్మ సూత్రములు ఎప్పుడెప్పుడు నశించి, అధర్మ సూత్రములు పెచ్చు పెరుగుతాయో అప్పుడు పరమనియామకుడు, దేవాదిదేవుడైన శ్రీహరి తన స్వీయ సంకల్పముచే అవతరించును.

ఈ యుగములో దేవాదిదేవుడు హరే కృష్ణ ఉద్యమమును ప్రారంభించుట కొరకు శ్రీ చైతన్య మహాప్రభువుగా అవతరించాడు. ఇప్పటి యుగమైన కలియుగములో ప్రజలు అత్యంత చెడుగాను, పాపాత్ములుగాను ఉందురు. వారికి ఆధ్యాత్మిక జీవితమును గూర్చిన ఎటువంటి అభిప్రాయము ఉండదు. మానవరూపము యొక్క లాభములను దుర్వినియోగము చేస్తూ పిల్లులు, కుక్కలవలె జీవించెదరు. ఇటువంటి పరిస్థితులలో దేవాదిదేవుడైన కృష్ణుని నుండి విభిన్నము కాని హరే కృష్ణ ఉద్యమమును శ్రీచైతన్య మహాప్రభువు ప్రారంభించారు.

ఎవరైన ఈ ఉద్యమముతో సాంగత్యము చేసినట్లయితే వారు స్వయముగా దేవాదిదేవునితో సాంగత్యము చేసినట్లే. ప్రజలు దీనిని సద్వినియోగము చేసుకోవాలి. తద్వారా ఈ కలియుగములో సృష్టించబడే కష్టములన్నిటి నుండి ఉపశమనము పొందగలరు.



***శ్రీమద్భాగవతము 9:24-56***

## ప్రచారమే సర్వసారము

***జీవితము నందు కష్టములను తొలగించుటకు భగవంతుడు తన ప్రతినిధులను పంపించును***

భౌతిక అస్తిత్వము పూర్తిగా అవాంఛనీయములతో నిండి ఉండును. మనకు ఇష్టములేని విషయములు ఒక ఉన్నత శక్తిచేత మన మీద రుద్దబడతాయి. మరియు ఈ అవాంఛనీయములన్ని భౌతిక ప్రకృతి యొక్క త్రిగుణముల ఆధీనములో ఉండునని మనము గ్రహింపజాలము. జీవితములోని అవాంఛనీయమైన సంఘటనలన్నీ లెక్కకులేనన్ని ఉపాయములు చేతను అరికట్టలేము. అటువంటి కష్టములు కేవలం భగవంతుని కరుణ వల్లనే తొలగును. ఆయన తన యదార్థ ప్రతినిధులను పంపి మానవులను జ్ఞానోదయము కావించి తద్వారా వారిని సమస్త వైపరీత్యముల నుండి కాపాడతాడు.

***శ్రీమద్భాగవతము 1:14-11***

# Put on Tilak



## శ్రీ వైష్ణవ ప్రణామ

వాఞ్ఛా కల్పతరుభ్యశ్చ
కృపా-సింధుభ్య ఏవ చ
పతితానామ్ పావనేభ్యో
వైష్ణవేభ్యో నమో నమః



# Thank You

